# నాకీ బిడ్డ వద్దు

– నెల్లుట్ల రమాదేవి

కడుపులో పాప కదులుతున్నట్లయి అప్రయత్నంగా తియని అనుభూతికి లోనయింది సుజాత. అప్పటి వరకూ చకాచకా అల్లుతున్న ఊలు స్వెట్టర్ పక్కన పెట్టి కుర్చీలో వెనక్కు వాలింది. ఇంకెంత? కొద్ది రోజుల్లో తమ ఇంటినంతా కాంతిమయం చేసే చిన్నారి పాప ఉదయించబోతుంది.

ఇంతకీ తనకు పుట్టబోయేది పాపా? బాబా? ఎవరయితేనేం? మాతృత్వమే ఒక తీయని అనుభూతి. ఒక ప్రాణికి జన్మనివ్వడమెంత గర్వకారణమైన విషయం? నవ మాసాలూ మోసి కనడం, వాళ్ళను పరిపూర్ణ వ్యక్తులుగా తీర్చిదిద్దడం స్త్రీకి తప్ప మరెవరికి చాతనవుతుంది? గులాబీ రంగు ఒంటితో నల్లని జుత్తుతో, ఆరోగ్యంగా ఉన్న బిడ్డ గుప్పెళ్ళు మూసుకుని ప్రశాంతంగా తన పక్కలో నిద్రపోతున్నట్లు ఒక్కక్షణం తలచుకొని పులకించి పోయింది సుజాత.

'అమ్మ' ఆ పిలుపులో ఎంత మాధుర్యం ఇమిడివుంది? తను పునర్జన్మ ఎత్తినా, తన రక్తమాంసాలు ధారపోసి, ఒక కొత్త జీవిని తయారు చేసినందుకే తల్లికి అంత గౌరవం కాబోలు.

బయట కలకలం విన్పించి కుర్చీలోంచి లేచి వెళ్ళి కిటికీ లోంచి బయటకు చూసింది సుజాత. స్కూలు విడిచినట్టున్నారు. పిల్లలంతా చేతిలో బ్యాగులు, టిఫిన్ బాక్సులు పట్టుకుని బిలబిలా కదిలి పోతున్నారు. రకరకాల కబుర్లు చెప్పుకుంటూ, గలగలా నవ్వుకుంటూ ఆనందమంతా వాళ్ళదేనన్నట్టు పోతున్న ఆ పిల్లలను చూడగానే సుజాత మనసు ఆనందంతో నిండిపోయింది.

తనూ బాల్యంలో ఈలాగే ఆడుతూ పాడూతూ ఉండేది. ఎంత తొందరగా గడిచిపోయాయి ఆరోజులన్నీ! సుజాతకి ఎందుకో తను చిన్నపుడు చదువుకున్న 'బార్ బార్ ఆతీహై ముజ్‌కో మధుర్ యాద్ బచ్‌పన్' అన్న హిందీ కవిత గుర్తుకు వచ్చింది. ఇప్పుడే కాదు బాల్యం గురించి ఎప్పుడు తల్చుకున్నా కవితే గుర్తకువస్తుంది.

పిల్లలంతా వెళ్ళిపోయేదాకా చూసి మళ్ళీ వచ్చి కుర్చీలో కూర్చుంది సుజాత. ఎదురుగా కాలెండర్లో తల్లి తన పాపకు పాలు పడుతోంది. ఆ తల్లి కళ్లలో ఎంత తన్మయత్వం? ఆ పక్కనే ఫోటో ఫ్రేములో నవ్వుతున్న బాబు. ఉంగరాల జుత్తుతో, చేతిలో విమానం బొమ్మతో చక్కటి చిరునవ్వు నవ్వుతున్నాడు. ఆబొమ్మపైన దృష్టి నిలిపి చూస్తూ ఉండిపోయింది సుజాత.

'కన్నా! ఇంకెప్పుడురా నువ్వు పుట్టేది? నీ చిన్నారి కాళ్ళతో తప్పటడుగులు వేస్తూ ఈ తల్లి గుండెల్లో ఆనందపు చిరుగంటలు మ్రోగించే మధుర గడియలు ఎప్పుడో!''

అలా ఎంతసేపు కూర్చుందో జ్ఞాపకమే లేదు. ఎవరో తలుపు దబదబా బాదినట్లనిపించి ఈ లోకంలోకి వచ్చి వెళ్ళి తలుపు తెరిచింది. ఎదురుగా నుదుటి నిండా చెమటలతో రవి ఆదుర్దాగా నిల్చున్నాడు.

''ఎంత సేపట్నుండి తలుపు కొడ్తున్నానో తెలుసా? లోపల ఏం చేస్తున్నావు?'' చెప్పులు విడుస్తూ అడిగాడు.

''అబ్బే! ఊరికే... అలా...'' నసిగింది సుజాత.

''అయితె తీరికగా కూర్చుని కలలు కంటు న్నారన్నమాట తమరు! అయినా అస్తమానూ అలా పిచ్చి ఆలోచనల్లో గడపవద్దని చెబితే వినవు'' ప్రేమగా సుజాత ముఖంలోకి చూస్తూ అన్నాడు.

పిచ్చి ఆలోచనలా? ఎంత మధురంగా వుంటాయి ఆ ఊహలు! రవి ఆఫీసుకి వెళ్ళినంత సేపూ ఆ మధురోహలే తన నేస్తాలు.

''ఇదేమిటి? ఏదో ఉత్తరం వచ్చినట్లుంది?'' టేబిల్‌పై కవరు చూసి అన్నాడు రవి.

'ఆ..! నాన్నగారు రాసారు. ఎల్లుండి అన్నయ్య వస్తున్నాడట నన్ను తీసుకెళ్ళడానికి' తెప్పరిల్లి జవాబిచ్చింది.

కళ్ళు పైకెత్తి చూశాడు రవి. ఆ చూపుల్లో ఇన్ని రోజులూ ఒంటరిగా ఎలా ఉండాలన్న దైన్యం ఉట్టిపడుతోంది.

సుజాతకి కూడా ఎలాగో వుంది. దగ్గరగా వచ్చి నిలబడిన రవి గుండెల్లో ముఖం దాచుకుంది.

''నాకేదో భయంగా ఉందండీ!'' బేలగా అంది.

''ఛ! ఛ! నువ్వు అలాంటి దిగుళ్ళేమీ పెట్టుకోకుండా సంతోషంగా!'' ఉండాలి. అయినా కండిషన్ నార్మల్‌గానే ఉందని డాక్టర్ చెప్పిందిగా? ఓదార్పుగాఅన్నా రవికికూడా లోపల దిగులుగానే ఉంది.

సుజాత పుట్టింటి వారు బాగా ఉన్నవాళ్ళు కావడంతో పెద్ద కుటుంబమనీ, అందునా ఉద్యోగం తప్ప పెద్దగా ఆస్తిపాస్తులేవీ లేవని మొదట రవికి ఇవ్వడానికి ఇష్టపడలేదు కానీ, రవి సుజాతని పెళ్ళి చేసుకోవాలని చాల ఉత్సాహం చూపించడమూ, సుజాత కూడా అతన్నే ఇష్టపడడంతో వాళ్ళ పెళ్ళి జరిగింది.

పెళ్ళయి ఎనిమిదేళ్ళయినా పిల్లలు లేకపోవడం ఇద్దరికీ విచారంగానే ఉంది. ఇద్దరికీ పిల్లలంటే చాలా యిష్టం. సుజాతకయితే మరీను. ఎక్కడ చిన్నారి పాపలను చూసినా, తనకు పిల్లలు లేని లోటు గుర్తువచ్చి విపరీతంగా బాధపడేది.

ఇన్నేళ్ళకు తన కలలు పండే రోజు వచ్చిందని సంతోషంగా ఉన్నా, ఆలస్యంగా కనుక కష్టం కావచ్చని భయంగా ఉంది సుజాతకి.

ఆ మర్నాడే సుజాతని వాళ్ళన్నయ్య వచ్చి తీసికెళ్ళాడు.

* * *

మత్తుగా కళ్ళు విప్పిన సుజాతకి ఒక్క క్షణం హాస్పిటల్ వాసన తప్ప ఏమీ తెలియలేదు. గది బయట నర్సుల గౌనుల రెపరెపలూ, ఆయాల మాటలూ ఆమెను ఈ లోకంలోకి తెచ్చాయి. నిన్న పెయిన్స్ వస్తుంటే తనను ఈ హాస్పిటల్‌కు తీసుకు రావడమూ, డాక్టర్ పరీక్ష చేసి కాన్పు కష్టమవుతుందనీ, సిజేరియన్ చేయాలని చెప్పడమూ తనను ఆపరేషన్ థియేటర్‌లోనికి తీసుకెళ్ళడమూ అన్ని లీలగా గుర్తొచ్చాయి.

మెత్తటి అడుగుల చప్పుడుతో సిస్టర్ లోపలికి వచ్చింది. 'సిస్టర్! నా పాపను చూపు' అనే లోగానే ''ఓ! మీకు మెలకువ వచ్చినట్టుందే! మీ వాళ్ళను పిలుస్తానుండండి!'' అంటూ గబగబా వెళ్ళిపోయి క్షణంలో తిరిగి వచ్చింది. ఈసారి ఆమె వెంట సుజాత తల్లీ, వదినా ఉన్నారు.

''ఒంట్లో ఎలా వుంది తల్లీ!'' అంటూ పక్కన స్టూలు పైన కూర్చుంది సుజాత తల్లి. ఆమె కళ్ళు బాగా ఏడ్చినట్లు ఎర్రగా ఉన్నాయి.

**మెత్తటి అడుగుల చప్పుడుతో సిస్టర్ లోపలికి వచ్చింది. 'సిస్టర్ నా పాపను చూపు' అనే లోగానే ''ఓ మీకు మెలుకువ వచ్చినట్టుందే! మీవాళ్ళను పిలుస్తానుండండి!'' అంటు గబగబా వెళ్ళిపోయి క్షణంలో వచ్చింది.**

'తనకు ఏమవుతుందో అని ఆదుర్దా పడ్డట్టుంది అమ్మ! అయినా ఇంకా చూడక మునుపే తన పాపపై తనకు ఇంత ప్రేమ ఉండగా ఇన్నేళ్ళు పెంచిన తల్లికి ఉండడంలో వింత ఏముంది?'' అనుకుంది.

''అమ్మా! ఇంతకీ నాకు పాపా! బాబా!'' తల్లిని అడిగి ''సిస్టర్! చూపించవూ!''సిస్టర్ కేసి తిరిగి అంది సుజాత.

''పాపే!'' అంది సుజాత వదిన సుజాతకేసి జాలిగా చూస్తూ.

సిస్టర్ సుజాతకేసి సానుభూతిగా చూస్తూ స్టాండు ఊయలకేసి నడిచింది మౌనంగా.


తల్లికేసి చూసింది సుజాత. ఆవిడ కూడా సుజాతకేసి ఎంతో దుఃఖం ఉగ్గబట్టుకున్నట్టుగా చూస్తోంది.

''ఎందుకు వీళ్ళందరూ అలా ఉన్నారు? ఒక వేళ తన పాపకేమైనా... ఛీ! ఛీ! ఎంత చెడ్డగా ఆలోచిస్తున్నాను! వీళ్ళంతా బాగా ఆదుర్దా పడ్డట్టున్నారు అసలు!''అనుకుంది లోపల్లోపలే.

పైకి మాత్రం ''నేను మిమ్మల్నందర్నీ బాగా కంగారు పెట్టేసినట్టున్నాను కదూ వదినా!''అంది.

ఆ మాటకి ఎవ్వరూ మాట్లాడలేదు.

పొత్తిళ్ళలో బిడ్డను తీసుకుని వస్తున్న నర్సు చూపుల్లో ఆసహ్యాన్ని గమనించలేదు సుజాత. తన కలల పంటనుతన ఆశల ప్రతిరూపాన్ని, తను జన్మనిచ్చిన



రూపాన్ని తొలిసారిగా చూడబోతున్న ఉద్వేగంతో, అణువణువునాచిగిర్చి పూసిన మాతృత్వపు మమకారంతో గబుక్కున లేచి చేతులు చాచబోయింది సుజాత.

''జాగ్రత్తమ్మా!''అన్న తల్లి హెచ్చరికతో కూడిన స్పర్శా, పొత్తికడుపు క్రింద చురుక్కుమన్న బాధా, తనకు ఆపరేషనయిందని గుర్తుకు తేగా కొద్దిగా నిరుత్సాహంగా వెనక్కువాలి పడుకుంది.

నర్సు నిశ్శబ్దంగా పాపను తీసుకువచ్చి సుజాత పక్కలో పడుకోబెట్టింది. తల పక్కకు తెచ్చి బిడ్డను దగ్గరగా తీసుకోబోతున్న సుజాత కెవ్వుమంది. ఈ అసహ్యకరమైన ఆకారానికా తను జన్మనిచ్చింది? ఈ పాప కోసమేనా తనిన్నాళ్ళూ కలలు కన్నది! ఇదేమిటి? ఈ ఆకారం తనలోంచే వచ్చిందా! తలపైన ఆ మెత్తటి గుజ్జులాంటి పెద్ద బుడిపె ఏమిటి? చంకల క్రింద చేతులు కాక ఆ రెండు వేలాడే అసంపూర్తి అవయవాలేమిటి? ఇంత వికృతమైన పాపనా తను కన్నది? వీల్లేదు! ఇది తన పాప కావడానికి వీల్లేదు! జెనెటిక్స్ సిద్ధాంతం ప్రకారం తల్లిదండ్రుల రూపు రేఖలు పిల్లలకు వస్తాయే! రవిదీ, తనదీ ఎంతో అందమైన జంట అని అందరూ అనేవారు తమ వంశంలో కూడా ఇలాటి వాళ్ళెవరూ లేరు. మరి ఈ పాప? ఛీ! ఛీ! ఇలాంటి పాపకు తను తల్లి కావడానికి వీల్లేదు! నో!

తన పాప ఒళ్ళంతా ఆత్రంగా తడిమి చూసి ముద్దులతో ముంచెయ్యాలనుకున్న సుజాత చేతులు మధ్యలోనే వెనక్కు వచ్చినాయి. చేతులు ముఖానికి కప్పుకున్న సుజాత ఆవేదనంతా మరు క్షణంలో అంతులేని దుఃఖంగా మారిపోయింది.

''ఊరుకో తల్లీ! ఏం చేస్తాం! అది మన తలరాత అనుకొని ఊరు కోవాలి! ఊరుకో సుజా!'' అంటున్న తల్లి, వదినల ఓదార్పు మాటలుగానీ, పక్క బెడ్ల వాళ్ళ సానుభూతి చూపులు గానీ, తెలియడం లేదు సుజాతకి.

తన స్వప్న ప్రపంచం కూలి పోయినట్టు తన జీవితమే వ్యర్థమయినట్లు ఆ నిరాశలో, ఆవేదనలో, దుఃఖంలో తను పూర్తిగా మునిగి పోయినట్లు

అనిపిస్తోందామెకు.

దుఃఖభారం కాస్త తగ్గాక "పాపకు పాలివ్వండి" అని చెప్పి వెళ్ళింది నర్స్.

పాపకు పాలిచ్చి ఇంకా బ్రతికించడమా! ఇన్నేళ్ళుగా పిల్లలు లేరని ఆవేదన చెందింది ఇలాంటి పాపకోసమేనా?

"సుజీ! పాలియ్యమ్మా! ఏం చేస్తాం చెప్పు తల్లీ! వచ్చిన ఖర్మ అనుభవించవలసిందే!" తల్లి మళ్ళీ ఓదార్చుతూ చెప్పింది.

ఇలాంటి రూపంతో జన్మించిన పాప ఏం చేసింది? తను పాలివ్వక చంపడం నేరం కాదా అనుకుని విధిలేక పాలివ్వసాగింది సుజాత. అయినా, తొలిసారిగా తన బిడ్డకు స్తన్యం ఇస్తున్న తల్లిలో ఉండే పరవశత్వం, అనుభూతీ, స్పందనా లాంటివేమీ లేవామెలో.

"రవికి ఇందాకే టెలిగ్రాం ఇచ్చాం" చెప్పింది తల్లి.

* * *

రవి ఇంకా అపనమ్మకంగా అలాగే చూస్తున్నాడు సుజాతకేసి. అతను సాయంత్రం ట్రైనులో తల్లిని తీసుకుని వచ్చాడు. ప్రయాణ బడలికతో ఉన్న ఆవిడ్ని అత్తవారింట్లో దింపి తను ముందుగా హాస్పిటల్‌కు వచ్చాడు. దారిలోనే అతనికి బావమరిది ఈ విషయం చెప్పినా అది అనుభవంలోకి వచ్చేసరికి భరించరానిదయింది. అతను సుజాతలాంటి అందమైన పాపను చూస్తాననుకున్నాడు.

సుజాత కూడా అతన్నే చూస్తూంది. పాపను చూడగానే తనకులాగానే అతనికి కూడా పితృమమకారం ఏదీ వెల్లివిరియలేదు. చూడలేక ముఖం పక్కకు తిప్పుకున్నాడు. తొలిసారిగా తండ్రినయానన్న తృప్తి, గర్వం లేనేలేవు. అవును ఎలా ఉంటాయి. ఇలాంటి బిడ్డను చూసినప్పుడు? తన మాట అలా ఉంచి రవి కూడా పుట్టబోయే బిడ్డమీద ఎన్ని ఆశలు పెట్టుకున్నాడు?

"ఏమండీ! మన పాపను చూసారా?" రెండు కన్నీటి చుక్కలుగా మొదలయి గట్లుతెగిన ప్రవాహంలా దుఃఖం వచ్చింది సుజాతకి.

"ఊరుకో సుజీ! ఇట్స్ అవర్ బాడ్‌లక్!" లోపల అగ్నిపర్వతాలు బద్దలవుతున్నా పైకి నిబ్బరంగా అన్నాడు.

అడుగుల చప్పుడుతో సుజాత తల్లీ, రవి తల్లీ లోపలికి వచ్చారు. రవితల్లి కనీసం సుజాతని పలకరించనైనా లేదు. లోపలికి వస్తూనే అంది. "నేననుకుంటూనే ఉన్నాను. ఇన్నేళ్లకి నీళ్ళోసుకుంటే అదేమిటో ఇలా విడ్డూరమవుతుందని!" పాపను తెచ్చి చూపబోయిన సుజాత తల్లితో "ఆ...! ఇంతోటి రంభను చూసేదేముందిలెండి! వెధవ సంతానం! ఏ అమ్మ కన్న పిల్లో అని ఊరూ, వాడా అనుకోరుటండీ! మా వంశంలో ఏడు తరాలు వెదికి చూసినా ఇలాంటి పిల్లల్ని కన్నవాళ్ళు లేరు. అయినా గర్భిణీ స్త్రీలు ఊరికే ఎలాంటి ఆలోచన్లు పెటుట్కుంటే అలాంటి పిల్లలు పుడ్తారట! పూజ కొద్దీ పురుషుడూ దానం కొద్దీ పిల్లలూ అన్నారు. ఆ అదృష్టం మాత్రం ఉండొద్దూ! ఇన్నాళ్ళకి మనవరాల్ని ఎత్తుకుందామని సంబరపడ్డాను. ఈ దయ్యప్పిల్లకు నాయనమ్మనని చెప్పుకున్నా అప్రదిష్టే! ఇటువంటి పిల్లలు పుట్టగానే పోతే ఏ బాధా ఉండదండీ! అయినా ఇదంతా మా ఖర్మ" అని గడగడా వాగుతుంటే రవి ఊరుకోలేక 'అమ్మా!' అన్నాడు మందలింపుగా.

"ఇదంతా నీ దురదృష్టంరా నాయనా! ఆ నిరంజనంగారమ్మాయిని చేసుకోరా అంటే విన్నావు కావు! ఇప్పుడా అమ్మాయికి రత్నాల్లా ముగ్గురు పిల్లలు! హూ! ఇప్పుడనుకొని ఏం లాభంలే!" అంటూ మాటల ఈటెల్ని వదిలి ఓ పావుగంట లాంఛనంగా ఉండి వెళ్ళింది ఆవిడ.


"ఆవిడ మాటలు నువ్వేమీ పట్టించుకోకు సుజా!" అన్నాడు రవి ఎంతో వ్యధగా.

"లేదండీ! ఆవిడ అందని కాదు! రేపు అందరూ మన పాపను ఇలాగే అంటారేమో!" గొంతుగద్గదమయింది సుజాతకి.

ఆ మర్నాడు ఇద్దరు ప్రెస్‌రిపోర్టర్లు కెమెరాలతో సహా వచ్చారు. సుజాత పాపని ఫోటో తీసి, సుజాతను ప్రశ్నలతో విసిగించి వెళ్ళిపోయారు. వాళ్ళుకాగానే హాస్పిటల్‌లో తమ వాళ్ళని చూడవచ్చిన వాళ్ళంతా గుంపులు గుంపులుగా చూసి వెళ్ళడం జరిగింది. ఆ రోజు సాయంత్రం వరకు బయటి నుంచి పాపను చూడవచ్చే వాళ్ళ సంఖ్య మరింత పెరిగింది.

వచ్చిన ప్రతివాళ్ళ కళ్ళలో పాపను చూడగానే అసహ్యం, సుజాతను చూడగానే సానుభూతి వ్యక్తమయ్యేవి. ఇదంతా భరించరానిదయింది సుజాతకు.

తనకు ఆవేదన, దుఃఖం కలిగించే ఈ పాప ఊరి వారందరికీ ఒక వింత. తన వాళ్ళ కళ్ళల్లోకూడా పాపను చూడగానే ఆసహ్యం— వాళ్ళెవరూ ఒక్కసారి కూడా పాపను ముచ్చటగా ఎత్తుకోలేదు. తనకు ముద్దులు మూటగట్టే పాప పుడితే వీళ్ళంతా ఇలా ప్రవర్తించేవాళ్ళా? "మా సుజీ కూతురు" అని గర్వంగా చెప్పుకుంటూ ఎత్తుకు తిరిగేవారు. ఎవరికీ పనికిరాని ఈ పాప పుట్టి ఏం సాధించింది? ఇప్పుడే ఇలా వుంటే ఇది పెరుగుతున్నకొద్దీ ఎన్ని సమస్యలు తలెత్తుతాయి? చిన్నతనంలోనూ, బడిలో చేరిన తరువాతా తోటి



కుక్కలు

ఓ రోజు మహాకవి ఇక్బాల్‌ను చూద్దామని ఇద్దరు అయినింటి యువతులు ఖరీదైన కారులో వచ్చారు.

వాళ్ళతో పాటు కార్లో రెండు కుక్కలు కూడా వచ్చాయి. కుక్కల్ని కారులోనే వదిలి వాళ్ళు ఇక్బాల్ ఇంట్లోకెళ్ళారు.

అప్పటి వరకూ బయట ఆడుకుని ఇంట్లోకి వచ్చారు ఇక్బాల్ పిల్లలు. వాళ్ళింటి ముందు పెద్దకారు, అందులో నిగనిగ లాడే కుక్కలుండటం ఆశ్చర్యం కలిగించింది వాళ్ళకు.


"నాన్నా! నాన్నా! మనింటికి కుక్కలు కారెక్కి వచ్చాయి." అని గట్టిగా అరిచారు.

"వాళ్ళు కుక్కలు కాదర్రా; మనుషులు" అన్నాడు. అసలు విషయం తెలియని ఇక్బాల్.

—పి.ఆర్.బద్దిగం (కరీంనగర్)

ఇదో కేసు

* శోభ *





### పోట్లాట

తల్లితో వయోలిన్ కచేరీ కెళ్ళాడు ఆరేళ్ళ నగేష్.

కచేరీలు వయోలిన్ విద్వాంసులు ఒకరి కొకరు అభిముఖంగా కూర్చుని సంగతులు వేస్తూంటే చూసిచూసి విసుగొచ్చింది. తల్లిని అడిగాడు.

"అమ్మా? ఆ ఇద్దరూ ఎంత సేపు కత్తులు సాన పెట్టుకుంటున్నారేగాని పోట్లాడు కోవడం లేదే!"

—వి. వెంకట రామరావు
(తిర్మిలాపురం)

పిల్లలు ఎంత హేళన చేస్తారు? తన చిన్నప్పుడు క్లాసులో ఓ నల్లటమ్మాయి ఉంటే ఆమెనంతా 'నల్లకాకి' అని ఏడిపించేవారు తక్కిన పిల్లలు. ఆ పిల్ల ఎంత బాధపడేదో, ఏడ్చేదో తనకు తెల్సు. కేవలం రంగు తక్కువయినందుకే అంత హేళనకు గురయితే, రేపు తన పాపను ఎన్ని రకాలుగా ,అంటారో? పక్కవాళ్ళ హేళన, అసహ్యం, జాలి గొలిపే చూపులు పాప ఎదిగే మనసుని ఎంత విరిచి వేస్తాయి? పెద్దయింతర్వాత పాపను ఎవరు పెళ్ళి——ఇక ఆలోచించలేక పోయింది సుజాత.

ఆ సాయంత్రం డాక్టర్ వార్డులు తిరుగుతూ సుజాత వద్దకు వచ్చింది.

"ఇలా ఎందుకు జరిగింది డాక్టర్?" సుజాత ఆవిడని ప్రశ్నించింది. ఆవిడ వాళ్ళ ఫామిలీ డాక్టర్ సుజాతను చిన్నప్పట్నుంచీ ఎరుగును. సుజాతకేసి సానుభూతిగా చూస్తూ "పిండంలో అబ్‌నార్మల్ కండిషన్స్ ఏర్పడినప్పుడు ఇలా జరుగుతుందమ్మా! సామాన్యంగా ఇలాంటి పుట్టుకలు పోషకాహార లోపం వల్ల ముఖ్యంగా పాలు పళ్ళులాంటివి తినలేని బీదవాళ్ళ పిల్లల విషయంలోనూ, అయిదు కాన్పులుదాటిన వాళ్ళలోనూ సంభవిస్తుంటాయి. నీ విషయంలో ఇలా జరిగిందని నాకూ బాధగానే ఉంది" అన్నది.

"డాక్టర్! ఇలా అడగడం తప్పని తెల్సు కానీ, తల్లిగా ఈ పాప భవిష్యత్తు నేను ఊహించలేక పోతున్నాను. పాపను..." ఇక అడగలేక ఆపేసింది సుజాత.

"సుజాతా! ఒక విషయం చెబుతాను విను. అసలు ఇలాంటి పిల్లలు పుట్టగానే చనిపోతారు. కొందరివిషయంలో అయిదారు రోజులు కూడా జరుగుతుంది. పాపను ఏదైనా చేయమని నన్నడుగు తున్నావంటే నీ తల్లిమనసు ఎంత బాధపడ్డాక ఈ నిర్ణయానికి వచ్చిందో ఒక ఆడదానిగా నేనర్థం చేసుకో గలనమ్మా! కానీ, ఒక డాక్టర్‌గా ప్రాణాలు పోయడానికే ప్రయత్నిస్తాను— కానీ తీయలేను. అయామ్ సారీ!" అంటూ డాక్టరు వెళ్ళిపోయింది.

ఆ రాత్రంతా పాప పాలు సరిగా తాగలేదు. నిద్ర కూడా పోలేదు. డాక్టరు వచ్చి చూసి తెల్లవారితే కానీ ఏ విషయం చెప్పలేనంది.


ఆ మర్నాడు తన పక్కలో చల్లగా తగిలిన బిడ్డను చూసుకొని ఆనందమో, విషాదమో తెలియని స్థితిలో కరువుతీరా ఏడ్చింది సుజాత.

**అంకితం**

అసహజంగా, వికృతంగా ఉన్న పిల్లలకు జన్మనిచ్చి, తమ వాళ్ళ నిష్ఠూర వాక్యాలనూ, సానుభూతినీ, కొందరి అసహ్యాన్ని దిగమింగి, అంతులేని క్షోభను అనుభవించే తల్లులకు—

—రచయిత్రి

## చిన్న వయసులోనే ఆరితేరిన కరాటే హీరో



వేదికపై వరుసగా ఎనిమిది మంది వంగి పడు కున్నట్టుగా వున్నారు. అంతలో ఆ ఎనిమిది మంది పైనుండి ఒక్క వుదుటున ఎగురుతూ, ఫెడేలు మని ఆ పెంకులను తన్ని తునాతునకలు చేశాడు ఓ వ్యక్తి. అంతా రెప్పపాటులో జరిగిపోయింది. ప్రేక్షకుల చప్పట్లు మిన్నుముట్టాయి.

ఆంధ్రప్రదేశ్ నుండి మొట్ట మొదటిసారిగా అతి చిన్న వయసులోనే కరాటే విద్యలో గొప్పగా చెప్పుకునే 'బ్లాక్ బెల్ట్'ను సంపాదించిన అతని పేరు ఆర్. సుదర్శన్. నల్గొండకు చెందిన 22 సంవత్సరాల సుదర్శన్ ప్రస్తుతం సోషల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నాడు. ఇండియన్ గ్రాండ్ మాస్టర్ యం.ఆర్. రావ్‌ఒక హార్ దగ్గర మద్రాసులో శిక్షణ పొంది విద్యలో ఆరితేరి, ఎన్నో మెలకువలు తెలుసుకొని షొటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లో కరాటే శిక్షణకై ప్రధాన శిక్షకుడుగా నియమించ బడ్డాడు. ఈ అసోసియేషన్‌ను జపాన్ గ్రాండ్‌మాస్టర్ అయిన నాకయామమసటోషి జపాన్‌లో స్థాపించాడు.

ఇప్పటివరకు ఎన్నో ప్రదర్శనలిచ్చి గుర్తింపు కలిగించే ఎన్నో అంశాలను అందులో ప్రదర్శించాడు సుదర్శన్. అందులో తలతో పెద్ద మంచు గడ్డలను పగులగొట్టడం, కత్తితో ఆత్మసంరక్షణ మొదలయిన అంశాలు కూడా వున్నాయి.

"ఆరోగ్యరీత్యా కరాటే ఎంతో మంచిది. గ్యాస్ట్రబుల్, బ్లడ్‌కేన్సర్, అల్సర్ లాంటివి నివారించవచ్చు. అంతే కాకుండా ఏకాగ్రత, ఆలోచన వేగం, కండరాల పుష్టి, సమయస్ఫూర్తిని మనిషిలో పెంచుతుంది కరాటే" అంటాడు సుదర్శన్.

మద్రాస్ వెళ్ళి కరటే విద్యలో నైపుణ్యానికి ప్రతీకగా గుర్తించే 'సేడాన్' గా తిరిగివచ్చిన సుదర్శన్ 1984 జనవరిలో జరిగిన జాతీయ కరాటే ప్రదర్శనలో బ్లాక్ బెల్ట్‌లో రెండవ డిగ్రీని అందుకున్నాడు.

ప్రస్తుతం సుదర్శన్ ఆధ్వర్యంలో ఆంధ్రమహిళా సభలో ఆడవాళ్ళకు కరాటే శిక్షణ యివ్వబడుతోంది. త్వరలోనే హైదరాబాద్ సిటీ పోలీస్‌కి శిక్షణ నిచ్చే ప్రయత్నంలో వున్నారు.

ఈ విద్యలో ఇంకా నైపుణ్యాన్ని సంపాదించి జపాన్ వెళ్ళి కరాటే పితామహులు అయిన పెద్దల దగ్గర శిక్షణ పొందాలని ఆశయాన్ని వెలిబుచ్చాడు సుదర్శన్.—వేణు